క్లుప్తంగా

నిమ్మ తోటల పరిశీలన



పొదలకూరు : మండలంలోని దుగ్గుంటరాజు పాళెంలో ఉపాధి హామీ పథకం కింద సాగుచేసిన నిమ్మతోటలను ప్లాంటేషన్ డిప్యూటీ కమిషనర్ ఎం అశోక్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. మొక్కల పెంపకం వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఉపాధి ఏపీడీలు శ్రీహరిరెడ్డి, మృదుల, సూపర్‌వైజర్ దయాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలకు పాదయాత్ర



తోటపల్లిగూడూరు: మండలంలోని కోడూరు గ్రామానికి చెందిన గోవిందమాల ధరించిన భక్తులు శుక్రవారం తిరుమలకు తరలివెళ్లారు. దేవాలయాల పరిరక్షణ కమిటీ కన్వీనర్ బత్తల వెంకటరమణయ్య ఆధ్వర్యంలో 25 మంది భక్తులు కోడూరు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తిరుమలకు బయలుదేరి వెళ్లారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



బుచ్చిరెడ్డిపాళెం రూరల్: నగర పంచాయతీ పరిధిలోని 16వ వార్డు కోదండరామాపురంలో సిమెంట్‌రోడ్డు నిర్మాణానికి చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి గతంలో ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కౌన్సిలర్లు ప్రమీలమ్మ, సత్యనారాయణరావు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన



కొడవలూరు: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఈవీఎంలపై ప్రయోగాత్మకంగా ఓటర్లకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఎంఈఓ-2 ఎన్ అంకయ్య ఈవీఎంలో ఎంచుకున్న అభ్యర్థికి ఓటు ఎలా వేయాలో ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీటీ గున్నం మల్లికార్జున, ఏఎస్సై గంధం ప్రసాద్, ఆర్‌ఐ సునీల్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు

తోటపల్లిగూడూరు: అంగన్‌వాడీ సిబ్బంది నిరవధిక సమ్మెతో అంగన్‌వాడీ చిన్నారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. నరుకూరులోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది విధులకు గైర్హాజరైన నేపథ్యంలో అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్నారులను తీసుకురావడం, భోజనం తయారు చేసి వడ్డించడం, తదితర కార్యక్రమాలను సచివాలయ సిబ్బంది, వలంటీర్ల సహకారంతో చేపడుతున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఉడా కిశోర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో బీసీలకు సముచిత స్థానం

మనుబోలు: వైఎస్సార్‌సీపీలో బీసీలకు సముచిత స్థానం కల్పిస్తున్నారని జట్లకొండూరు ఉపసర్పంచ్ ఆవుల తులసీరాం పేర్కొన్నారు. వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన సందర్భంగా శుక్రవారం ఆయన విజయవాడలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తులసీరాం మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ బీసీలకు అధిక ప్రాధాన్యమిస్తూ వారి రాజకీయ ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. గత పదేళ్లుగా కాకాణి వెంట నడుస్తూ పార్టీ అభివృద్ధికి పాటు పడుతున్నానని తెలిపారు.2024లో మారోసారి మంత్రి కాకాణిని ఎమ్మెల్యేగా గెలిపించునేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

పారదర్శకంగా ఓటరు జాబితా సవరణ



మాట్లాడుతున్న వికాస్ మర్మత్

నెల్లూరు(బారకాసు): ఫారం – 6, 7, 8ను క్షేత్రస్థాయిలో పరిశీలించి తుది ఓటరు జాబితాను పారదర్శకంగా పూర్తి చేయాలని కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో ఎన్నికల విభాగాధికారులు, సిబ్బందితో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జాబితా రూపకల్పన ప్రక్రియను అసిస్టెంట్ ఎలక్టోరల్ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఏఈఆర్వోలు దేవీకుమారి, ధనుంజయరెడ్డి, శ్రీనివాసులు, దశయ్య, నిర్మలానందబాబా తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాలను తొలగించాలి

ప్రధాన మార్గాల వెంబడి వ్యర్థాలను సత్వరమే తొలగించి, మురుగు చేరకుండా చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. కస్తూర్బా కళాక్షేత్రం, కేవీఆర్ పెట్రోల్ బంక్ కూడలి, మాగుంట లేఅవుట్, ముత్తుకూరు రోడ్డు, చిల్డ్రన్స్ పార్కు, కాకుపల్లి తదితర ప్రాంతాలను ఇంజినీరింగ్, శానిటేషన్ విభాగాధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు.

సచివాలయాల్లో తనిఖీ

34 / 1 గౌతమినగర్, 35 / 1 లేక్‌వ్యూ కాలనీలోని వార్డు సచివాలయాలను కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆడుదాం.. ఆంధ్రా పోటీల్లో ఎక్కువ మంది క్రీడాకారులు, వీక్షకులను భాగస్వాములను చేయాలని సూచించారు. కులగణన సర్వేలో భాగంగా వలంటీర్లతో కలిసి కార్యదర్శులు సచివాలయ పరిధిలోని ప్రజల సమాచారాన్ని సేకరించాలని సూచించారు.

జెడ్పీ పాఠశాలలో పరిశీలన

నగరంలోని జెడ్పీ పాఠశాలను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జాతీయ పాఠ్య ప్రణాళిక ఫ్రేమ్ వర్క్‌పై సమావేశాన్ని నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో శనివారం నుంచి నిర్వహించనున్నారని వివరించారు. కార్యక్రమానికి స్కూల్ ఎడ్యుకేషన్, లిటరసీ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ సంజయ్‌కుమార్ హాజరుకానున్నారని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని జెడ్పీ పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడనున్నారని చెప్పారు. ఎస్‌ఈ సంపత్‌కుమార్, ఏఈ అర్పిత పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు తగవు



మాట్లాడుతున్న నేతలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): వెంకటేశ్వరపురంలో బ్యాంక్ శాఖ మూడు నెలల్లో ప్రారంభంకానుందని.. సీపీఎం నేతలు తమ ఉనికిని కాపాడుకునేందుకు కొందరు పొదుపు మహిళలతో కలిసి ర్యాలీని నిర్వహించి నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 53వ డివిజన్ నేత బాగి వెంకటరమణ పేర్కొన్నారు. వెంకటేశ్వరపురంలోని పార్టీ కార్యాలయంలో పలువురు నేతలతో కలిసి విలేకరులతో శుక్రవారం ఆయన మాట్లాడారు. వెంకటేశ్వరపురంలో బ్యాంక్ ఏర్పాటు విషయాన్ని అధికారులకు ఎమ్మెల్యే తెలియజేశారన్నారు. సీపీఎంను ప్రజలు ఎప్పుడో మర్చిపోయారని విమర్శించారు. నేతలు వెంగళ్‌రెడ్డి, మునీర్, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను మరోసారి సీఎం చేయాలి



మాట్లాడుతున్న నేతలు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): పేదల జీవితాల్లో వెలుగులు కొనసాగేందుకు జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేయాలని పలువురు పిలుపునిచ్చారు. ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నగర నియోజకవర్గంలోని 5, 8, 16, 47, 54వ డివిజన్లలో కార్పొరేటర్ల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఐదో డివిజన్లోని 5 / 1 జాకీర్‌హుస్సేన్‌నగర్ – 3 సచివాలయ పరిధిలో ఓబిలి రవిచంద్ర.. 8వ డివిజన్లోని 8 / 1 ముకుందపురం సచివాలయ పరిధిలో మొగ్గళ్లపల్లి కామాక్షిదేవి.. 16వ డివిజన్లోని 16 / 3 రామ్‌జీనగర్ – 2 సచివాలయ పరిధిలో వేనాటి శ్రీకాంత్‌రెడ్డి.. 47వ డివిజన్లోని 47 / 1 గిడ్డంగివీధి సచివాలయ పరిధిలో పొట్లూరి రామకృష్ణ.. 54వ డివిజన్లోని 54 / 2 జనార్దన్‌రెడ్డికాలనీ సచివాలయ పరిధిలో సఫియా బేగం ఆధ్వర్యంలో కార్యక్రమాలను జరిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డులను ఏర్పాటు చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పతాకాలను ఆవిష్కరించారు.

ప్రజా సంక్షేమం జగనన్నతోనే సాధ్యం



రేషన్ కార్డులను అందజేస్తున్న గౌరి

నెల్లూరు(బారకాసు): ప్రజా సంక్షేమం సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళాధ్యక్షురాలు, 21వ డివిజన్ కార్పొరేటర్ మొయిళ్ల గౌరి పేర్కొన్నారు. నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు డివిజన్లోని సచివాలయంలో శుక్రవారం అందజేసిన అనంతరం ఆమె మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వంలో అర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు.

సాబ్జీ మృతికి సంతాపం

నెల్లూరు(టౌన్): రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సాబ్జీ మృతి చెందడంపై ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఆయన సేవలను ఉపాధ్యాయులు ఎప్పటికీ మరువరని చెప్పారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

విశేషాలంకారంలో వేణుగోపాలుడు



నెల్లూరు(బృందావనం): మూలాపేటలోని రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవస్థానంలో స్వామివారు వైకుంఠనాథన్ అవతారంలో శుక్రవారం దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా పేరూరు రాజ్యలక్ష్మి, సునీల్‌కుమార్ వ్యవహరించారు.

ఆరోగ్యశ్రీపై 20 నుంచి అవగాహన

ఇందుకూరుపేట: ఈ నెల 20 నుంచి గ్రామాల్లోని అన్ని గృహాలను వైద్యారోగ్య సిబ్బంది సందర్శించి వైఎస్సార్ ఆరోగ్యశ్రీపై అవగాహన కల్పించాలని జగదేవిపేట పీహెచ్‌సీ వైద్యాధికారులు సీ కిషోర్, బ్రహ్మేశ్వరనాయుడు సూచించారు. శుక్రవారం జగదేవిపేట పీహెచ్‌సీలో వైద్యారోగ్య సిబ్బందికి ఆరోగ్య శ్రీ సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచిందని తెలిపారు. ఎలాంటి ఆరోగ్య సమస్య ఎదురైనా, ప్రమాదానికి గురైనా ప్రజలకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ ద్వారా అందించే సేవలను వివరించాలన్నారు. క్షయ వ్యాధిని పూర్తి స్థాయిలో నియంత్రించేందుకు అడాల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. హెల్త్‌ఎడ్యుకేటర్ సుధాకర్‌రావు, సూపర్‌వైజర్లు రమ, సతీష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తల ర్యాలీ



నెల్లూరు(వీఆర్సీసెంటర్): అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఎం నగర, రూరల్ కార్యదర్శులు కత్తి శ్రీనివాసులు, బత్తల కృష్ణయ్య కోరారు. నగరంలోని ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు శుక్రవారం చేపట్టిన నిరసన కార్యక్రమానికి వీరు మద్దతు పలికారు. అనంతరం ఐసీడీఎస్ కార్యాలయం నుంచి ప్రభుత్వాస్పత్రి వరకు ర్యాలీని నిర్వహించారు. నేతలు వెంగయ్య, నాగేశ్వరరావు, కుమార్, షాహినాబేగం, బలరామ్, పద్మ, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుండీ కానుకల లెక్కింపు



నెల్లూరు(బృందావనం): నవాబుపేటలోని భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థాన హుండీ కానుకలను లెక్కించారు. ఈ ఏడాది జనవరి మూడు నుంచి శుక్రవారం వరకు కానుకల రూపంలో రూ.6,12,895 మేర భక్తులు సమర్పించారని ఈఓ శ్రీనివాసరావు తెలిపారు. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ వంగాల శ్రీనివాసులురెడ్డి, అర్చకులు కార్తికేయశర్మ, మల్లికార్జునశర్మ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందిద్దాం



సర్టిఫికెట్లను అందుకున్న చిన్నారులు

నెల్లూరు(బారకాసు): భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందిద్దామని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరమ్మ పేర్కొన్నారు. నవలాకులతోట సెంటర్‌లోని సరస్వతీ శిశు మందిర్ ప్రాంగణంలో కలర్స్ డేను శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, బీజేపీ నేతలు ముక్కు రాధాకృష్ణ, విజయశ్రీ, డాక్టర్ వినీల, జయప్రద తదితరులు పాల్గొన్నారు.

బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం



నెల్లూరు రూరల్: తుఫాన్ కారణంగా రూరల్ నియోజకవర్గంలో ఇబ్బంది పడిన వారిని అన్ని విధాలా ఆదుకుంటామని డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఎంపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు దొంతాలి, ఆమంచర్ల ప్రాంతాల్లో వరద సాయాన్ని విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డితో కలిసి విజయకుమార్‌రెడ్డి శుక్రవారం అందజేశారు. రూ.2500, 25 కిలోల బియ్యాన్ని పంపిణీ చేశారు. గొల్లకందుకూరు, సజ్జాపురం, కొత్తవెల్లంటి ప్రాంతాల్లో పరిహారాన్ని అందజేశారు. రైల్వే బోర్డు సభ్యుడు స్వర్ణా వెంకయ్య, పార్టీ ఎస్టీ విభాగ జిల్లా అధ్యక్షుడు పాలకీర్తి రవి, హరిబాబుయాదవ్, సునీల్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మర్రిపాడు జెడ్పీటీసీ మల్లు సుధాకర్‌రెడ్డి, చెవిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మొబీనా తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక



ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

నెల్లూరు(బారకాసు): బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదికను తిరుపతిలో జనవరి 28న అఖిల భారత బ్రాహ్మణ కల్యాణోపాధ్యాయ వివాహ సమాచార కేంద్రాల సంఘం, వెంకట గాయత్రి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నామని ట్రస్ట్ అధ్యక్షుడు శేషగిరిరావు తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. పాల్గొనాలనుకునే బ్రాహ్మణులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, వివరాలకు 94402 71154, 92478 44224 నంబర్లను సంప్రదించాలని సూచించారు. ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు విశ్వనాథ్, సుబ్బారావు, ప్రదీప్‌కుమార్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజూ కొనసాగిన ధర్నా



నెల్లూరు(దర్గామిట్ట): డిమాండ్ల సాధన కోసం ఆశ వర్కర్లు చేపట్టిన ధర్నా శుక్రవారంతో రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద వంటావార్పును నిర్వహించారు. శిబిరం వద్దకు కలెక్టరేట్ ఏఓ షఫీమాలిక్ వచ్చి ఆశ వర్కర్ల యూనియన్ నేతల నుంచి వినతిపత్రాన్ని స్వీకరించారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అన్నపూర్ణమ్మ, విజయమ్మ, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, రాజశేఖర్, పద్మ, సతీష్, సంపూర్ణమ్మ, సుబ్రహ్మణ్యం, సునీల్, కామాక్షమ్మ, సురేష్, రమణ, అల్లాడి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కోదండరామావతారంలో రంగడు



నెల్లూరు(బృందావనం): పగల్‌పత్తు ఉత్సవాలను పురస్కరించుకొని నగరంలోని తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థానంలో స్వామివారు కోదండరామావతారంలో శుక్రవారం దర్శనమిచ్చారు. ఉభయకర్తగా అనుమాలశెట్టి నారాయణరావు వ్యవహరించారు.

పాటలు, నృత్య పోటీలు రేపు



ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

నెల్లూరు(బృందావనం): నగరంలోని పురమందిరంలో ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించనున్నామని శాంతి కల్చరల్స్ సంస్థ అధ్యక్షుడు అమానుల్లాఖాన్ పేర్కొన్నారు. పురమందిర ప్రాంగణంలోని ఓపెన్ ఆడిటోరియంలో ఆహ్వాన పత్రికలను శుక్రవారం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. పాటలు, డ్యాన్స్ పోటీలను ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించనున్నామని చెప్పారు. రమణయ్య, బెల్లంకొండ నాగరాజు, గౌస్‌బాషా, మల్లికార్జున పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

నెల్లూరు(టౌన్): దర్గామిట్టలోని ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులను శుక్రవారం అందజేశారు. పోటీల్లో వ్యక్తిగత స్పోర్ట్స్ చాంపియన్‌గా మాన్విత ప్రణతి నిలిచారు. ఓవరాల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ చాంపియన్‌షిప్‌ను నెల్లూరు ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాల దక్కించుకుంది. ఇక్కడ గెలుపొందిన వారు అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వచ్చే నెల నాలుగు నుంచి ఆరు వరకు నిర్వహించనున్న పోటీలకు హాజరుకానున్నారు. సుధాకర్‌రావు, విజయ్‌కుమార్, పీడీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ నేడు



మాట్లాడుతున్న విజయన్

నెల్లూరు(వీఆర్సీసెంటర్): ఇంధన పొదుపు వారోత్సవాలను పురస్కరించుకొని అవగాహన ర్యాలీని శనివారం నిర్వహించనున్నామని ఎస్పీడీసీఎల్ జిల్లా సర్కిల్ ఎస్‌ఈ విజయన్ తెలిపారు. నగరంలోని విద్యుత్ భవన్‌లో విలేకరుల సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఈ నెల 20 వరకు నిర్వహించనున్న వారోత్సవాల్లో ఇంధన పొదుపు ఆవశ్యకత, పొదుపు చర్యలపై అవగాహన కల్పించనున్నామని పేర్కొన్నారు. విద్యుత్ భవన్ నుంచి కస్తూర్బా కళాక్షేత్రం వరకు నిర్వహించనున్న ర్యాలీని జేసీ కూర్మనాథ్ ప్రారంభించనున్నారని వివరించారు.

పొట్టి శ్రీరాములుకు నివాళి



నివాళులర్పిస్తున్న ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి



ఏఎంసీ కార్యాలయంలో..



జెడ్పీ కార్యాలయంలో..



కార్పొరేషన్ కార్యాలయంలో..



వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో..



వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో..

నెల్లూరు(క్రైమ్): పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోని ఆయన విగ్రహంతో పాటు పలు ప్రాంతాల్లో చిత్రపటాలకు నివాళులర్పించారు.

- ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఎస్పీ నివాళులర్పించారు.

నెల్లూరు(పొగతోట): నగరంలోని జెడ్పీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, సీఈఓ చిరంజీవి నివాళులర్పించారు.

నెల్లూరు(బారకాసు): పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మేయర్ స్రవంతి పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు. అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, డీసీపీ దేవీకుమారి తదితరులు పాల్గొన్నారు.

- సుబేదారుపేట సమీపంలోని మెప్మా కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేశారు.

నెల్లూరు(దర్గామిట్ట): పొట్టి శ్రీరాములు ఆదర్శప్రాయుడని విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. నగరంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు. పార్టీ నేతలు స్వర్ణా వెంకయ్య, హరిబాబుయాదవ్, మల్లు సుధాకర్‌రెడ్డి, వేలూరు శివసునీల్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు మొబీనా, పాలకీర్తి రవి, వేలూరు శ్రీధర్‌రెడ్డి, నెల్లూరు పవన్‌కుమార్‌రెడ్డి, సూరిబాబు, కొండేటి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(సెంట్రల్): నగరంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పేర్నేటి కోటేశ్వరరెడ్డి నివాళులర్పించారు. మార్కెట్ కమిటీ అధికారులు ఉమాపతిరెడ్డి, తాటిపర్తి వెంకటేష్, నవీన్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(బృందావనం): ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి నెల్లూరు సిటీ వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చలువాది నాగేశ్వరరావు, పాదర్తి బాలాజీ, కోశాధికారి పబ్బిశెట్టి నందకిషోర్, సభ్యులు వైభవ్ శ్రీనివాస్, రమేష్, సాయిబాబా, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

- పొట్టి శ్రీరాములు విగ్రహానికి అంతర్జాతీయ వైశ్య సమాఖ్య ఉపాధ్యక్షుడు, స్వాతంత్ర్య సమర యోధుడు చలమయ్య నివాళులర్పించారు. శరత్, నాగేశ్వరరావు, రవీంద్రనాథ్, ఆవోపా సభ్యులు శేషగిరిరావు, రామకృష్ణ, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.